www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -167 బుధవారం 28 ఆగష్టు 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545



## కూల్చివేతల ఖర్చు మొత్తం మీదే..

అక్రమ నిర్మాణదారులకు హైడ్రా స్పష్టీకరణ

వ్యర్థాల తరలింపునకు భారీగా ఖర్చు

ఆ సొమ్మంతా వసూలు చేయనున్నట్లు ప్రకటన

ఇప్పటి వరకు 166 నిర్మాణాల కూల్చివేత

2లో.



ఇడి, సిబిఐ కేసుల్లో బెయిల్ మంజూరు

దర్యాప్తు పూర్తి కావడంతో బెయిల్‌కు అర్హురాలు

సుప్రీం ద్విసభ్య ధర్మాసం వెల్లడి

# కవితకు బెయిల్

ఐదు నెలలుగా జైలులోనే కవిత

బెయిల్ వస్తుందా..రాదా అన్న ఉత్కంఠ

జైలులో రెండుసార్లు ఆరోగ్య సమస్యలు

ఎట్టకేలకు ఊపిరి పీల్చుకున్న కుటుంబ సభ్యులు

న్యూఢిల్లీ,ఆగస్టు 27 ప్రజావినికిడి:
మద్యం కుంభకోణం కేసులో నిందితురాలిగా ఉన్న ఎమ్మెల్సీ కవితకు ఎట్టకేలకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీంతో గత ఐదు నెలలుగా తీహార్ జైలులో ఉన్న ఆమె విడుదల కానున్నారు. ఈ మేరకు సుప్రీం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు ఇచ్చింది. మిగతాది 2లో...




కేసీఆర్ బిడ్డను... నన్ను జైలుకు పంపించి

జగమొండిని చేశారు: కవిత కంటతడి

ఓ తల్లిగా ఐదున్నర నెలలు జైల్లో ఉండటం

బాధగా ఉందని వ్యాఖ్య

ఫైటర్లం... పోరాటం చేస్తామన్న కవిత

## సెప్టెంబర్ 17నుంచి ప్రజాపాలన2.0

హెల్త్, రేషన్ కార్డుల కోసం వివరాల సేకరణ

ప్రజల హెల్త్ ప్రొఫైల్ తయారీకి నిర్ణయం

2లో.

గోషామహల్‌లో కొత్తగా ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం

సీజనల్ వ్యాధుల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి

అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి



## రాజముద్రనే మార్చేస్తారా ?

ఇది అధికారికమా.. అనధికారికమా

వరంగల్ ఫ్లెక్సీపై కెటిఆర్ ఆగ్రహం

హైదరాబాద్, ఆగస్టు 27 ప్రజావినికిడి:
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తెలంగాణ రాజముద్రను మార్చడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు. ఇది అధికారిక నిర్ణయమా లేక అనధికార నిర్లక్ష్యమా అని మండిపడ్డారు. అసలు ఏం జరుగుతుందో కనీసం మీకైనా తెలుసా అంటూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని ప్రశ్నించారు. మిగతాది 2లో...




## ఐసీసీ నూతన చైర్మన్ గా జై షా ఏకగ్రీవ ఎన్నిక



గ్రెగ్ బార్ క్లే స్థానంలో ఐసీసీ పగ్గాలు అందుకోనున్న జై షా

డిసెంబరు 1 నుంచి ప్రారంభం కానున్న జై షా పదవీకాలం

ప్రస్తుతం బీసీసీఐ కార్యదర్శిగా, ఆసియా క్రికెట్ కౌన్సిల్ చైర్మన్ గా ఉన్న షా

2లో.

## కలరాకు ఓరల్ టీకా

హిల్‌కాల్ పేరుతో విడుదల..

14 రోజుల వ్యవధిలో 2 సార్లు తీసుకుంటే చాలు

అందుబాటులోకి తీసుకువచ్చిన భారత్ బయోటెక్




హైదరాబాద్, ఆగస్టు 27 ప్రజావినికిడి:
వ్యాక్సిన్ దిగ్గజ కంపెనీ భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ తాజాగా కలరాకు ఓరల్ టీకాను అందుబాటులోకి తీసుకువచ్చింది. 'హిల్‌కాల్' పేరుతో మంగళవారం అధికారికంగా విడుదల చేసింది. ఈ టీకాను 14 రోజుల వ్యవధిలో రెండుసార్లు తీసుకోవాల్సిఉంటుంది. ఏడాది వయసు దాటిన పిల్లలు మొదలు.. వృద్ధుల వరకు అందరూ దీన్ని తీసుకోవచ్చు.అమెరికాకు చెందిన హిల్లేమాన్ లాబొరేటరీస్ వారి నుంచి లైసెన్స్ తీసుకుని.. దీన్ని అభివృద్ధి చేశారు. టీకా ఆవిష్కరణ సందర్భంగా భారత్ బయోటెక్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ కృష్ణ ఎల్లా మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో 4.5 కోట్ల డోసులను ఉత్పత్తి చేసే ప్లాంట్ ఉందని, రాబోయే కొద్ది నెలల్లో భువనేశ్వర్‌లో మరో ప్లాంట్‌ను ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. దాంతో.. 20 కోట్ల డోసులను ఉత్పత్తి చేసే సామర్థ్యం తమకు ఉంటుందన్నారు. "2030 నాటికి కలరా రహిత ప్రపంచమే లక్ష్యంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో) పనిచేస్తోంది. మేము కూడా ఆ లక్ష్యంలో భాగస్వాములమవుతాం" అని వ్యాఖ్యానించారు. ప్రపంచవ్యాప్తంగా ఏటా 10 కోట్ల కలరా టీకాల డిమాండ్ ఉందని, అయితే.. 4 కోట్ల డోసుల లోటు కొనసాగుతోందని వివరించారు.



## యాదాద్రీశుడి సేవలో గవర్నర్

ఘనంగా స్వాగతించిన ఆలయ అధికారులు

2లో.

# ఎమ్మెల్సీ కవితకు బెయిల్



(మొదటి పేజి తరువాయి)

ఆమె దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ విశ్వనాథన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. కవిత తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ, ఈడీ తరఫున ఏఎస్‌జీ వాదనలు వినిపించారు. ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం కవితకు బెయిల్ మంజూరు చేసింది. ఈడీ, సీబీఐ కేసుల్లో బెయిల్ ఇస్తున్నట్లు ధర్మాసనం పేర్కొంది. బెయిల్ మంజూరుకు సుప్రీంకోర్టు మూడు ప్రధానమైన కారణాలు చెప్పింది. సీబీఐ తుది ఛార్జిషీట్ దాఖలు చేసిందని.. ఈడీ కూడా దర్యాప్తు పూర్తిచేసిందని పేర్కొంది. దీంతో ఇక నిందితురాలు జైలులో ఉండాల్సిన అవసరం లేదంది. మహిళగా కూడా పరిగణించాల్సి ఉందని అభిప్రాయపడింది. అందుకే బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ధర్మాసనం వెల్లడించింది. కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ)ఈ ఏడాది మార్చి 15న అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద అరెస్ట్ చేసినట్లు ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్ జోగేందర్ అప్పట్లో ప్రకటించారు. అరెస్ట్ వారెంట్‌తో ఆమె ఇంటికి వెళ్లిన ఈడీ అధికారులు తొలుత సోదాలు నిర్వహించి, మనీ లాండరింగ్ నిరోధక చట్టం ప్రకారం విచారించి కవిత వాంగ్మూలం నమోదు చేశారు. ఆమె నుంచి ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కవితను తిహార్ జైలుకు తరలించారు. దిల్లీ మద్యం విధానంలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ 2022 ఆగస్టులో సీబీఐ కేసు నమోదు చేసింది. ఇదే కేసులో హైదరాబాద్‌కు చెందిన మద్యం వ్యాపారి అరుణ్ రామచంద్రపిళ్లై వాంగ్మూలాన్ని సేకరించిన అనంతరం కవితకు నోటీసులు జారీ చేసింది. మరోవైపు దిల్లీ మద్యం టెండర్ల వ్యవహారంలో సౌత్ లాబీ తరఫున రూ.కోట్లు చేతులు మారాయనే కోణంలో ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. అరుణ్ రామచంద్రపిళ్లై రిమాండ్ నివేదికలో అతడిని కవిత బినామీగా పేర్కొంది. ఈ సౌత్ గ్రూప్ ద్వారా రూ.100కోట్ల ముడుపులు ఆప్‌కు హవాలా మార్గంలో అందాయని అభియోగం మోపింది. గతేడాది మార్చిలో కవితకు నోటీస్ జారీ చేసి విచారించింది. ఆ తర్వాత మరోమారు కూడా సమన్లు జారీ చేసింది. అవి మహిళలకు ఉన్న హక్కులను ఉల్లంఘించేలా ఉన్నందున వాటిని కొట్టేయాలని ఆమె గత ఏడాది మార్చి 15న సుప్రీంకోర్టును ఆశ్రయించి అప్పట్లో ఉపశమనం పొందారు. సరిగ్గా ఈ ఏడాది అదే రోజు ఆమెను ఈడీ అరెస్టు చేసింది. ఇదే కేసులో ఆప్ నేత మనీస్ సిసోడియాకూడా ఇటీవలే బెయిల్‌పై బయటకు వచ్చారు. దీంతో కవతకు కూడా ఏరట దక్కడం ఖాయమని బిఆర్ఎస్ నేతలు భావిస్తూ వచ్చారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బెయిల్ వస్తుందో..రాదో.. అని గత ఐదు నెలలుగా ఉత్కంఠ సాగింది. అరెస్టయిన మార్చి-15 నుంచి ఆగస్టు-27 వరకూ ఉన్న సస్పెన్స్‌కు తెరపడింది. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కవితకు బెయిల్ మంజూరు చేసింది. సుమారు గంటన్నరకు పైగానే సుప్రీంకోర్టులోఈడీ తరఫు, కవిత తరఫు లాయర్ల మధ్య వాడీవేడిగా వాదనలు జరిగాయి. అంతకుమించి ప్రశ్నల వర్షం.. లాయర్లు ఒకరిపై ఒకరు కన్నెర్రజేసుకోవడం ఇవన్నీ జరిగాయి. మధ్యలో కలుగజేసుకున్న ధర్మాసనం సైతం అటు ఈడీ.. ఇటు కవిత లాయర్లపై ప్రశ్నల వర్షం కురిపించింది. చివరికి కవితకు అయితే బెయిల్ మంజూరైంది. దీంతో గులాబీ శ్రేణులు ఆనందంలో మునిగితేలుతున్నాయి. కవిత అరెస్ట్ అయినప్పట్నుంచీ నిన్న మొన్నటి వరకూ తిహార్ జైలులో ఆరోగ్య పరంగా ఇబ్బందులు పడ్డారు. కవిత ఎన్నోసార్లు అస్వస్థతకు లోనయ్యారు.. జైలులో ఉండగా కవిత రెండు సార్లు అస్వస్థతకు లోనయ్యారు. జూలై 16న తొలిసారిగా కవితను ఢిల్లీలోని దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. రెండు రోజుల తర్వాత 18న ఆమెను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టులో హాజరుపరచగా, తనకు ఎదురవుతున్న అనారోగ్య సమస్యలను జడ్జి
కావేరి బవేజా దృష్టికి తీసుకెళ్లారు. ఆ తర్వాత కవిత విజ్ఞప్తి మేరకు ఢిల్లీ ఎయిమ్స్‌లో వైద్య పరీక్షలకు అనుమతి ఇచ్చారు. అప్పటి నుంచి ఆమె ఆరోగ్య పరిస్థితి పూర్తిగా మెరుగుపడలేదు. జైలు వైద్యులే ఆమెకు వైద్యం అందించారు. ఆ తర్వాత ఆగస్టు-22న మరోసారి కవిత అస్వస్థతకు గురయ్యారు. ఢిల్లీ ఎయిమ్స్‌లో వైద్య పరీక్షలు నిర్వహించి, తిరిగి జైలుకు తీసుకెళ్లారు. కొంతకాలంగా కవిత గైనిక్ సమస్యలతో బాధపడుతూ ఉండటం.. దీనికి తోడు ఇటీవల వైరల్ జ్వరం బారినపడ్డారు. దీంతో.. కవిత భర్త అనిల్ సమక్షంలో వైద్య పరీక్షలు చేశారు. కవిత జైలులో ఉండగా 11 కిలోల బరువు తగ్గారు. ఈ విషయాన్ని స్వయంగా ఆమె సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పడంతో కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ శ్రేణులు తీవ్ర ఆందోళన చెందారు. అంతేకాదు.. సోదరి పడుతున్న కష్టాలను చూసి చలించిపోయిన అన్న.. ఒక్కొక్కటిగా బయటికి చెప్పారు. కవితకు బీపీ పెరగడంతో మాత్రలు వేసుకోవాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తంచేశారు. అంతేకాదు.. జైలు శుభ్రంగా లేదని, కవిత చాలా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. 11 వేల మంది ఖైదీలు ఉండాల్సిన తిహార్ జైల్లో 30 వేల మంది ఉన్నారన్నారు. అదే రోజున కవితకు త్వరలోనే బెయిల్ వచ్చే అవకాశాలున్నాయని అలా చెప్పారు.. ఇలా రోజుల వ్యవధిలోనే ఆగస్టు-27న కవితకు బెయిల్ వచ్చింది. దీంతో కేటీఆర్‌తో పాటు బీఆర్ఎస్ నేతలు ఊరట చెందారు. ఇక కవిత బెయిల్ పిటిషన్ విషయానికొస్తే.. బెయిల్ కవిత పెద్ద పోరాటమే చేసింది. ఓ వైపు కవిత.. మరోవైపు బీఆర్ఎస్ పెద్దలు చేయని ప్రయత్నాలు అంటూ లేవు. రౌస్ అవెన్యూ కోర్టు, ఢిల్లీ హైకోర్టు.. ఆఖరిన సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులోనూ ఎన్నోసార్లు విచారణ జరగడం, వాయిదా పడటంతో రోజురోజుకూ టెన్షన్ పెరిగిపోయింది. మంగళవారం నాడు ఉదయం నుంచి నరాలు తెగే ఉత్కంఠ.. బెయిల్ వస్తుందా..? కవిత మళ్లీ జైలుకు వెళ్లాల్సి వస్తుందా..? అనేదానిపై హైటెన్షన్ నెలకొంది. ఓ వైపు కవిత తరఫు లాయర్లు.. మరోవైపు ఈడీ తరఫు లాయర్ల వాడీవేడి వాదనలతో ఏం జరుగుతుందో అని ఒక్కటే టెన్షన్. కవిత బయటికి వస్తుందా..? రాదా..? అని ఆర్డర్ కాపీ చదివేటప్పుడు జనాలంతా మరీ ముఖ్యంగా బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు టీవీలు, యూట్యూబ్‌లకు అతుక్కుపోయారు. కవితకు బెయిల్ అని ఎప్పుడైతే వార్త వచ్చిందో హమ్మయ్యా.. అని గులాబీ శ్రేణులు ఊపిరిపీల్చుకున్నాయి.

# సెప్టెంబర్ 17నుంచి ప్రజాపాలన2.0

హైదరాబాద్,ఆగస్టు 27 ప్రజావినికిడి:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం ఏర్పాటైన కొత్తలో ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించిన సర్కార్.. ఇప్పుడు మరో దరఫా ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించేందుకు సిద్ధమైంది. రేషన్ కార్డు, హెల్త్ కార్డుల కోసం వివరాలు సేకరించనుంది. పూర్తి హెల్త్ ప్రొఫైల్‌తో రాష్ట్రంలో ప్రతి పౌరుడికి హెల్త్ కార్డు మంజూరు చేయాలని భావిస్తోంది. ఇందుకు సంబంధించి క్షేత్రస్థాయిలో అధికారులను సన్నద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ మేరకుమంగళవారం నాడు స్పీడ్ (స్మార్ట్ ప్రోయాక్టీవ్ ఎఫిషియెంట్ అండ్ ఎఫెక్టివ్ డెలివరీ)పై అధికారులతో సీఎం సమావేశమయ్యారు. ఈ భేటీలో అధికారులకు సీఎం కీలక సూచనలు, సలహాలు ఇచ్చారు. సెప్టెంబర్ 17వ తేదీ నుంచి పది రోజుల పాటు మరోసారి ప్రజాపాలన కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఇకపై రేషన్ కార్డులు, హెల్త్ కార్డులకు లింక్ ఉండదని, వేర్వేరుగా కార్డులు జారీ చేస్తామని సీఎం చెప్పారు. ప్రజా పాలనలో ప్రతి కుటుంబం నుంచి అందుకు అవసరమైన వివరాలను సేకరిస్తామన్నారు. రాష్ట్రమంతటా అన్ని గ్రామాలు, వార్డుల్లో ప్రజా పాలన కార్యక్రమానికి నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహాతో కలిసి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, వైద్యారోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా చొంగ్తూ, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి ఈ సమావేశంలో పాల్గొన్నారు. హెల్త్ డిజిటల్ కార్డుల జారీకి ఎలాంటి పద్ధతి అనుసరించాలి... ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ను నమోదు చేసేందుకు ఏయే వైద్య పరీక్షలు చేయాలి.. గ్రామాల్లోనే హెల్త్ చెకప్ శిబిరాలు ఏర్పాటు



చేయాలా... రాష్ట్రంలో ఉన్న లాబోరేటరీల సాయం తీసుకోవాలా...? వెంటనే పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. హెల్త్ డిజిటల్ కార్డుకు సంబంధించి ఫ్రాన్స్‌లో ఉత్తమమైన విధానం అనుసరిస్తున్నారని ఇటీవల విదేశీ పర్యటనలో తనను కలిసిన ప్రతినిధులు చెప్పారని, అక్కడ అనుసరించే విధానాన్ని పరిశీలించాలని అధికారులకు సూచించారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ వైద్య సేవలకు, సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందించేందుకు ఇకపై రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే హెల్త్ కార్డు ప్రామాణికంగా ఉంటుందని సీఎం అన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. డెంగ్యూ, చికున్ గున్యా, వైరల్ జ్వరాలతో వివిధ ఆసుపత్రుల్లో పెరుగుతున్న కేసులపై ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాదులు రాకముందే తగిన నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్తో పాటు రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో దోమల నిర్మూలనకు ఫాగింగ్, స్ప్రే ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఫాగింగ్ క్రమం తప్పకుండా జరిగేలా చూడాలని, ఎప్పటికప్పుడు అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి తనిఖీలు
చేయాలని సీఎం ఆదేశించారు. పని చేయని ఉద్యోగులను, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చేపట్టే చర్యల పట్ల ఉదాసీనంగా వ్యవహరించే వారిని సస్పెండ్ చేయాలని సీఎం హెచ్చరించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ సమన్వయంతో పని చేయాలని సీఎం ఆదేశించారు. అవసరమైతే పోలీసు విభాగం, స్వచ్ఛంద సంస్థలు, మీడియా సహకారంతో సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారు. అన్ని జిల్లాల్లోనూ కలెక్టర్లు, పంచాయతీరాజ్ అధికారులు సీజనల్ వ్యాధులపై వెంటనే ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. అన్ని జిల్లాల్లో కలెక్టర్లు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని, పలు గ్రామాలు, పట్టణాలకు వెళ్లి పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. డెంగ్యూ, చికున్ గున్యా కేసులు నమోదైన ప్రాంతాలకు వెళ్లి కారణాలను గుర్తించాలని, అవసరమైన పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే, హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రిని గోషామహల్‌కు తరలించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఇందుకు సంబంధించి భూ బదలాయింపు కార్యక్రమాన్ని ముమ్మరం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఆస్పత్రి నిర్మాణానికి ఆర్కిటెక్ట్స్‌తో డిజైన్లు రూపొందించాలన్నారు. వచ్చే 50 ఏళ్లను దృష్టిలో ఉంచుకుని ఆస్పత్రిని నిర్మించాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా డిజైన్లు ఉండాలన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా రోడ్ కనెక్టివిటీ ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

## యాదాద్రీశుడి సేవలో గవర్నర్ జిష్ణుదేవ్

యాదగిరిగుట్టఆగస్టు 27 ప్రజావినికిడి: రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం యాదాద్రి ఆలయానికి చేరుకున్న గవర్నర్‌కు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ నారసింహుడికి ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత గవర్నర్‌కు ఆలయ అర్చకులు వేదాశీర్వ చనం అందించగా, అధికారులు స్వామివారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలను అందచేశారు. గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ మంగళ, బుధ, గురువారాల్లో పలు జిల్లాల్లో పర్యటించనున్నారు. రోడ్డు మార్గాన యాదగిరిగుట్టకు చేరుకున్న ఆయన లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి బయలుదేరి ఉదయం 11.30 గంటలకు ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహానికి చేరుకుంటారు. మధ్యాహ్నం ఒంటిగంటకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో 25 మంది జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు పొందిన రచయితలు, కళాకారులతో సమావేశం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలోని యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి చేరుకొని పూజలు నిర్వహించిన అనంతరం సరస్సును సందర్శించనున్నారు. అక్కడి నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురంలోని కోటగుళ్లను సందర్శించి పూజలు చేస్తారు. సాయంత్రం 6.30 గంటలకు ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం బుస్సాపురంలోని లక్నవరం సరస్సు వద్దకు చేరుకొని హరిత రిసార్ట్‌లో ఇతర అధికారులతో కలిసి రాత్రి బస చేయనున్నారు. బుధవారం ఉదయం 8 గంటలకు లక్నవరం నుంచి హనుమకొండ జిల్లా పర్యటనకు వెళ్లనున్నారు. ఈ నెల 29న మధ్యాహ్నం 2.20 గంటలకు ఆలేరు మండలంలోని కొలనుపాక జైన దేవాలయాన్ని, సోమేశ్వర ఆలయాన్ని దర్శించుకుంటారు. మధ్యాహ్నం 3.30 గంటలకు భువనగిరి పట్టణ పరిధిలోని స్వర్ణగిరి ఆలయాన్ని సందర్శిస్తారు. సాయంత్రం 5.15 గంటలకు భువనగిరి కలెక్టరేట్‌లో రచయితలు, కళాకారులు, ప్రముఖులు, రాష్ట్ర జాతీయ అవార్డు గ్రహీతలను కలుస్తారు.

## ఐసీసీ నూతన చైర్మన్ గా జై షా ఏకగ్రీవ ఎన్నిక

ఆగస్టు 27 ప్రజావినికిడి:

భారత క్రికెట్ రంగంలోనే కాదు, అంతర్జాతీయ క్రికెట్ యవనికపైనా తనదైన ముద్ర వేసేందుకు జై షా సిద్ధమయ్యారు. జై షా అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) నూతన చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఐసీసీ చైర్మన్ గా గ్రెగ్ బార్ క్లే కొనసాగుతుండగా, ఆయన ఈ ఏడాది డిసెంబరులో పదవీ విరమణ చేయనున్నారు. అనంతరం జై షా ఐసీసీ పగ్గాలు అందుకోనున్నారు. జై షా 2019 నుంచి బీసీసీఐ కార్యదర్శిగా కొనసాగుతున్నారు. 2021 నుంచి ఆసియా క్రికెట్ కౌన్సిల్ చైర్మన్ గా వ్యవహరిస్తున్నారు. ఐసీసీ చైర్మన్ గా డిసెంబరు 1న బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రస్తుత ఐసీసీ చైర్మన్ గ్రెగ్ బార్ క్లే మూడోసారి పదవి చేపట్టరాదని నిర్ణయించుకోవడంతో, ఐసీసీ చైర్మన్ పదవికి జై షా ఒక్కరే రేసులో మిగిలారు. దాంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ప్రకటించారు. ఐసీసీ నూతన చైర్మన్ గా ఎన్నికవడం పట్ల జై షా హర్షం వ్యక్తం చేశారు. ఐసీసీ బృందంతో, ఇతర సభ్య దేశాలతో కలిసి క్రికెట్ అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. గతంలో ఎన్ శ్రీనివాసన్ (2014-15), శశాంక్ మనోహర్ (2016-20) ఐసీసీ చైర్మన్లుగా వ్యవహరించగా... జగ్ మోహన్ దాల్మియా (1997-2000), శరద్ పవార్ (2010-2012) ఐసీసీ అధ్యక్షులుగా పనిచేశారు. ఇప్పుడు ఈ వరుసలో జై షా ఐసీసీ చైర్మన్ పీఠం అధిష్ఠించనున్నారు. ఇంతజేసీ జై షాది చిన్న వయసే. ఆయన వచ్చే నెలలో 36వ ఏట అడుగుపెట్టనున్నారు.

# కూల్చివేతల ఖర్చు మొత్తం మీదే..

హైదరాబాద్,ఆగస్టు 27 ప్రజావినికిడి:

హైదరాబాద్ లోని చెరువులను ఆక్రమించి కట్టిన నిర్మాణాలను కూల్చివేస్తూ ప్రజల అభిమానం చూరగొన్న హైడ్రా.. తాజాగా అక్రమ నిర్మాణదారులకు మరో షాక్ ఇచ్చింది. కూల్చివేతలకు అయ్యే ఖర్చు మొత్తం వారే భరించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. కూల్చివేతలకు సంబంధించి బుల్డోజర్లు, వాటికి ఇంధనం, ఆపరేటర్ కు వేతనం, కూల్చివేతల తర్వాత పోగవుతున్న వ్యర్థాల తరలింపు.. వీటికయ్యే ఖర్చు మొత్తం అక్రమ నిర్మాణదారుల నుంచే వసూలు చేస్తామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తేల్చిచెప్పారు. ఇందుకోసం ప్రభుత్వానికి లేఖ రాయనున్నట్లు తెలిపారు. ఆర్ఆర్ చట్టం కింద ఈ మొత్తం వ్యయాన్ని నిర్మాణదారుల దగ్గరే వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరతామన్నారు. హైడ్రా ఇప్పటి వరకు సిటీలోని 18 ప్రాంతాల్లో 166 అక్రమ నిర్మాణాలను కూల్చివేసింది. ఇందులో పలు భారీ కట్టడాలు కూడా ఉండడంతో నిర్మాణ వ్యర్థాలు పెద్ద ఎత్తున పోగయ్యాయి. ఆక్రమణలు తొలగించడంతో పాటు చెరువులను పూర్వ స్థితిలోకి తీసుకురావడానికి తవ్వకాలు జరపాల్సి ఉంటుందని, భవిష్యత్తులో మళ్లీ కబ్జాలు జరగకుండా వాటి చుట్టూ ఫెన్సింగ్ వేయాల్సి ఉంటుందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చెప్పారు. వ్యర్థాల తరలింపుతో పాటు ఈ ఏర్పాట్లకు రూ.కోట్లలో ఖర్చవుతుందని ఆయన వివరించారు. అయితే, హైడ్రా వద్ద ప్రస్తుతం నిధులు ఆ స్థాయిలో లేవని ఆయన వివరించారు. ఇప్పటి వరకు జరిపించిన కూల్చివేతలకు ఇచ్చిన కాంట్రాక్టులోనే శిథిలాల తొలగింపును కూడా చేర్చామని తెలిపారు.

# రాజముద్రనే మార్చేస్తారా ?

(మొదటి పేజి తరువాయి)

. తెలంగాణ అస్తిత్వ చిహ్నాలైన ఃాకతీయ తోరణం, చార్మినార్‌లతో ఈ వెకిలి పనులు ఏంటంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. కాకతీయ కళాతోరణం, చార్మినార్ లేని రాజముద్రతో గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం ఎదుట అధికారులు ఏర్పాటు చేసిన ప్లెక్సీ ఇది.. ఈ కొత్త చిహ్నం ఎవరు, ఎప్పుడు ఆమోదించారంటూ నిలదీశారు. ఒకవేళ ఆమోదించకపోతే అధికారులు ఎందుకు దీన్ని వాడారన్నారు. దీనికి కారకులెవరో కనుక్కుని వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఃాజముద్రను అధికారులు ఇష్టారీతిగా వినియోగిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని తక్కువ చేసేలా రాజముద్రలో మార్పులు చేసే ప్రతిపాదన ముందుకు తెచ్చింది. ప్రజల నుంచి వ్యతిరేకత రావడంతో వెనక్కి తగ్గింది. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు మాత్రం అత్యుత్సాహం చూపి రాజముద్రను మార్చారు. ఎల్ఆర్ఎస్‌పై సందేహాల నివృత్తి కోసం ప్రభుత్వం అన్ని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో సోమవారం హెల్ప్ డెస్క్ బ్యానర్ ఏర్పాటు చేశారు. ఇందులో తెలంగాణ రాజముద్ర మార్చేశారు. అధికారిక రాజముద్ర కాకుండా కొత్తగా చేసి పెట్టారు. అధికారులు రాజముద్రను మార్చడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వం వరంగల్ చారిత్రక గొప్పదనాన్ని తెలిపేలా రాజముద్రలో కాకతీయ కళాతోరణాన్ని పెడితే, మున్సిపల్ కార్పొరేషన్ విరుద్ధంగా వ్యవహరించిందని విమర్శిస్తున్నారు. వరంగల్ నగర ఔన్నత్యాన్ని తగ్గించేలా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
బుధవారం 28 ఆగష్టు 2024

# హిందూ బీసీ మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర పటేల్ ఆధ్వర్యంలో ఆమరణ దీక్ష...

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్..




ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష మంగళవారం నాడు మూడో రోజు కొనసాగింది. హైదరాబాదు నగరం శివారు ప్రాంతమైన దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధిలోని చర్చిగాగిల్లాపూర్ ప్రాంతంలో ప్రొఫెసర్ జయశంకర్ ప్రాంగణంలో మూడోరోజు ఆమరణ నిరాహారదీక్ష కొనసాగిన హిందూ బీసీ మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర పటేల్, బిసి ఆజాద్ యూత్ ఫెడరేషన్ అధ్యక్షులు జక్కని సంజయ్ నేత ఈ ఆమరణ దీక్షను చేస్తున్నారు. మంగళవారం నాడు ఈ దీక్ష శిబిరాన్ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే ప్రభుత్వం కుల గణన చేపట్టాలని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ బీసీ సమాజం మీరు చేస్తున్న దీక్షకు మద్దతుగా ముందుకు వచ్చి నిరసనలు తెలియజేస్తున్నారని ఆయన ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రతి కుల సంఘం, ప్రతి బీసీ సంఘం, ప్రతి బీసీ నాయకుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నరని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ డిమాండ్ నెరవేర్చని పక్షంలో రాష్ట్ర మొత్తం భగ్గుమంటుందని బిసి విద్యార్థులు బీసీలకు మేధావులు బిసి ప్రజాస్వామ్యవాదులు అందరు నిరసనలకు చేస్తారని ఆయన పిలుపునిచ్చారు. బీసీ జన సభ అధ్యక్షులు రాజారాం యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో బీసీ పోరాట యోధులు ఉన్నారని నేడు తెలంగాణ అమరవీరుల వారసత్వాన్ని పునికిపించుకొని బీసీ రిజర్వేషన్ల కోసం పోరాటం ఉధృతం చేస్తారని తెలిపారు. తాత్సారం చేస్తే తగు బుద్ధి చెప్తామని ఆయన హెచ్చరించారు. సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ద్వంద వైఖరి విడనాడాలని చెప్పారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రక్రియను చేపట్టాలని హెచ్చరించారు లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీకి బీసీలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ దీక్షకు సంఘీభావం తెలిపిన వారిలో సోషల్ జస్టిస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ కె వి గౌడ్, బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షుడు బొంగు ప్రసాద్ గౌడ్, వర్కర్స్ పార్టీ అధ్యక్షులు రాయబండి పాండురంగా చారి, బీసీ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు కోట్ల వాసుదేవ్ పటేల్, హిందూ బిసి ఆజాది సంగ్ అధ్యక్షులు దేశం మహేష్ గౌడ్, హిందూ బిసి మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుబ్బకోటి ఆంజనేయులు ముదిరాజ్, జనరల్ సెక్రెటరీ చింతలగారి వెంకటస్వామి పటేల్, హిందూ బిసి మహాసభ నాయకులు కుంటి విజయకుమార్ మాదిగ, కులగనన సాధన సమితి అధ్యక్షులు డాక్టర్ అవ్వరు వేణు కుమార్ నేత,జీడి వెంకటేష్, మేకల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పాపయ్య యాదవ్ నగర్ లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు..

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ పాపయ్య యాదవ్ నగర్ గోకుల యాదవ సంఘం వాసులు ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణ జన్మస్టమి వేడుకల్లో పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ:సంతోషాలతో ఉండాలని కోరిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం భరతనాట్య కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 127 డివిజన్ అధ్యక్షులు పెరిక శివ,వెంకట్రావు యాదవ్,తిరుమల రాజు యాదవ్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఇద్దరు బైక్ దొంగల అరెస్టు..

## షాద్ నగర్ పట్టణ సీఐ విజయ్ కుమార్..






ప్రజావినికిడి,(షాద్ నగర్):
ఇంటి ముందు ఉన్న బైక్ లను దొంగిలిస్తున్న ఇద్దరు దొంగలను షాద్ నగర్ పోలిసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. పట్టణ సీఐ విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం షాద్ నగర్ పట్టణంలోని హాజీపల్లి రోడ్ లోని ఎన్జీవో కాలనీకి చెందిన మూడావత్ కమల్య నాయక్ తన ఇంటి ముందు పార్క్ చేసిన బైక్ కనిపించడం లేదని ఈ నెల 18న పోలిసులను ఆశ్రయించాడు.కేసు నమోదు చేసిన పోలిసులు అన్ని రకాలుగా విచారణ చేయగా పట్టణంలోని గాంధీ నగర్ కాలనీకి చెందిన సూరమోని శ్రీశైలం,లింగారెడ్డి గూడ గ్రామానికి చెందిన బీశ్వ రాజులు కలసి ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తున్నట్లు గుర్తించి చాకచక్యంగా పట్టుకున్నారు. దొంగలను విచారించిన పోలిసులు వారి నుండి దొంగిలించిన ఆరు ద్విచక్ర వాహనాలను స్వాదీనం చేసుకున్నారు. నిందితులు దుకాణాల ఎదురుగా,ఇంటి ముందు నిలిపిన వాహనాలను టార్గెట్ గా చేసుకుని నకిలీ తాళంచెవిల సహాయంతో తాళం తీస్తారని,అలా కుదరక పోతే హ్యాండిల్ ను విరగొట్టి బైక్ లను దొంగిలించుకు పోయి వాటిని అమ్మగా వచ్చిన సొమ్ముతో జల్సాలు చేయడం అలవాటుగా చేసుకున్నారని తెలిపారు.ఈ కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి కోర్ట్ లో హాజరు పరచినట్లు తెలిపారు.కేసు చెదనలో చాకచక్యంగా వ్యవహరించిన షాద్ నగర్ ఎస్ఐ శరత్ కుమార్,కానిస్టేబుల్ సిబ్బంది కృష్ణ, శంకరయ్య,మహేశ్, రాజేశ్,రఫీ లను అభినందించారు. వారికి తగిన రివార్డ్ లను పై అదికారుల ద్వారా ఇప్పించనున్నట్లు తెలిపారు.

# అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి..

## వినాయక చవితి నిమజ్జన వేడుకల్లో ఎవరికి ఇబ్బంది కలగొద్దు..

## శంషాబాద్ డీసీపీ బి.రాజేష్ షాద్ నగర్ డివిజన్ స్థాయి సమావేశం..







ప్రజావినికిడి,(షాద్ నగర్):
వచ్చే వినాయక చవితి పండగ నేపథ్యంలో అన్ని శాఖలకు చెందిన అధికారులు సమన్వయంతో పనిచేస్తూ అప్రమత్తంగా ఉండాలని శంషాబాద్ డీసీపీ బి రాజేష్ సూచించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సోమవారం శంషాబాద్ డీసీపీ,షాద్ నగర్ ఎసిపి రంగస్వామి ఆద్వర్యంలో పట్టణంలోని మల్లికార్జున ఫంక్షన్ హాల్ లో వినాయక చవితి పండగ సందర్భంగా షాద్ నగర్ సబ్ డివిజన్ కి సంబంధించి అన్ని శాఖల ముఖ్య అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డీసీపీ రాజేష్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనం సందర్బంగా షాద్ నగర్ డివిజన్ చుట్టూ పక్కల చెరువుల వద్ద తీసుకోవలసిన చర్యల పట్ల సూచనలు చేశారు.నిమజ్జనం సందర్భంగా బక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని తెలియజేశారు.ఈ అధికారుల సమన్వయ సమావేశానికి ఆర్డిఓ కార్యాలయ ఏఓ జ్యోతి,మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకన్న, ఫైర్ స్టేషన్ ఆఫీసర్ జగన్,పలు మండలాల ఎంఆర్ఓ లు,ఎంపిడిఓ లు, ఆర్%డ%బి డిఈ,ఏఈ లు, ఎలక్ట్రిక్ ఏఈ లు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు,రెవెన్యూ అధికారులు,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్,కడ్తాల్ ఇన్స్పెక్టర్,అమనగల్ ఇన్స్పెక్టర్ లు తదితర అధికారులు పాల్గొన్నారు.

# బతుకమ్మ బండ చెట్ల వెంకటేష్ ఆధ్వర్యంలో నారాయణ హాస్పిటల్ వారి ఫ్రీ హెల్త్ క్యాంప్..

## పాల్గొన్న కార్పొరేటర్.. రావుల శేషగిరి..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ బతుకమ్మ బండ పరిధిలో అధ్యక్షులు చెట్ల వెంకటేష్ ఆధ్వర్యంలో నారాయణ హాస్పిటల్ వారి ఫ్రీ హెల్త్ క్యాంప్ ప్రారంభించిన బిజెపి నాయకులు కార్పొరేటర్ రావుల శేషగిరి.ఈ కార్యక్రమంలో జిల్లా మోర్చా ఓవిసి ప్రచార కార్యదర్శి లకోజి మురళీకృష్ణ వెంకట్ లక్ష్మణ్ శివప్ప దేవేందర్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు..

ప్రజావినికిడి,(హయత్ నగర్):
హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు అభిమానుల మధ్య , బిజెపి శ్రేణుల సమక్షంలో ఘనంగా జరిగాయి.హయత్ నగర్ ముద్దుబిడ్డ ప్రజా నాయకులు హయత్ నగర్,డివిజన్ ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ డివిజన్ ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా స్వయంగా తన దగ్గరుండి సమస్యలను పరిష్కరించి నాయకులు నవజీవన్ రెడ్డి జన్మదిన సందర్భంగా పెద్ద ఎత్తున బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు కాలనీ వాసులు,బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు జీవనన్న మిత్రబృందం సభ్యులు జీవనన్న అభిమానులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# హైడ్రా కమిషనర్ రంగనాథ్ ని కలిసిన కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్..



ప్రజావినికిడి,(కొత్తపేట):
హైదారాబాద్ మహానగరంలో ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్లో కబ్జాలకు గురైన వాటిపై హైడ్రా తీసుకుంటున్న చర్యలపై కార్పొరేటర్ పవన్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.
అనంతరం కొత్తపేట డివిజన్ పరిధిలోని వున్నటువంటి మూసి ప్రాంతం బఫర్ జోన్లో అక్రమ నిర్మాణాలపైన చర్యలు తీసుకోవాలని కోరారు.కొత్తపేట డివిజన్ పరిధిలోని వున్నటువంటి ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని తెలంగాణ పార్క్ శ్రీ రామలింగేశ్వర కాలనీ పక్కన 1980 సంవత్సరములో సర్వే నంబర్ 143,146, 159,160 నెంబర్లలో సుమారు 3 ఎకరాల 12 గుండల ప్రభుత్వ స్థలం వుండేదని, ఇప్పుడు కేవలం 19 గుంటలు మాత్రమే వున్నదని అన్నారు, వెంటనే స్పందించి సర్వేలు చేయించి తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ పవన్ కుమార్ కమిషనర్ ని కోరారు.మరియు సలకం చెరువులో వున్న ఓవైసీ బ్రదర్స్ కాలేజీపై కూడా తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ కు కోరారు. అనంతరం వారు స్పందిస్తూ ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్లో కబ్జాలకు గురైన స్థలపైన చర్యలు తీసుకుంటున్నామని అది ఐపోయిన వెంటనే కబ్జాలకు గురైనటువంటి ప్రభుత్వ స్థలాలపై చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలియజేశారు.అనంతరం కార్పొరేటర్ పవన్ కుమార్ మీడియాతో మాట్లాడారు.

# బీసీ గర్ల్స్ హాస్టల్లో అన్ని సమస్యలే..?



ప్రజావినికిడి,(అంబర్ పేట్):
నగరంలోని అన్నీ బీసీ గర్ల్స్ హాస్టల్లో అన్ని సమస్యలే నెలకొన్నాయని తెలంగాణ స్టేట్ బీసీ స్టూడెంట్ ప్రెసిడెంట్ కొండే కోటేశ్వరి అన్నారు.మంగళవారం నాడు మూసారాంబాగ్, చైతన్యపురి, కొత్తపేట్, ఖైరతాబాద్ తదితర ప్రాంతాల హాస్టల్ లను సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థినీలతో సంభాషించగా వారి సమస్యలు విన్నవించారు.హాస్టల్లో ఉన్న విద్యార్థినీలకు సరైన ఆహార వసతులు లేవన్నారు.అన్నంలో రాళ్లు,పురుగులు ఉంటున్నాయన్నారు. డైలీ ఒకసారి మాత్రమే ఏదో ఒక కర్రీ ఉండడమే కాకుండా ఎక్కువగా పప్పుతో గడుపుతున్నారని ఆరోపించారు. బాత్‌రూంలు సరిపడే విధంగా లేవన్నారు.15 నుండి 20 మంది విద్యార్థినీలకు ఒక వాష్ రూమ్ ఉంది. విద్యార్థినీలకు స్కాలర్ షిప్ లు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ విద్యార్థినీల మెస్ చార్జీలు 15వందల రూపాయల నుండి 3వేల రూపాయలు ప్రభుత్యం పెంచాలన్నారు.బెడ్‌లు లేక చాలా మంది నేలపైనే పడుకోవడం జరుగుతుందన్నారు. గర్ల్స్ పాకిట్ మనీ వెయ్యి రూపాయలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.ముఖ్యంగా విద్యార్థినీలు కాలేజీలలో చదువు ముగించుకొని హాస్టల్ కు తిరిగి వచ్చే సరికే బస్సులు ఆలస్యంగా రావడంతో హాస్టల్ కు వచ్చే సరికి 6:30 నిమిషాలకే గేటు మూయడం సరికాదని హెచ్చరించారు.కనీసం 8:30 నిమిషాలకు లాక్ వేయాలని కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బీసీ హాస్టల్ లపై ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థీనీలను ఆదుకోవాలని తెలంగాణ స్టేట్ బీసీ స్టూడెంట్ ప్రెసిడెంట్ కొండే కోటేశ్వరి కోరారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

## పహాడి షరీఫ్ స్టేషన్ పరిధిలో నమోదైన ఒక మైనర్ బాలికపై వేధింపుల కేసులో నిందితుడికి ఒక ఏడాది కఠిన కారాగార శిక్ష విధింపు..

ప్రజావినికిడి,(ఎల్బీనగర్): పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ఇరవై ఏళ్ల యువకుడు పాఠశాలకు వెళ్ళే 15 ఏళ్ళ ఒక మైనర్ బాలికను దురుద్దేశంతో వెంబడిస్తూ, వేధింపులకు గురిచేసిన సంఘటన Cr.NO 154/2019 కేసులో నిందితుడు నిందితుడు భాను ప్రకాష్ S/o రవీందర్ రెడ్డి, వయస్సు 20 సంవత్సరాలు,వృత్తి: ప్రైవేటు ఉద్యోగంR/o శ్రీరామ్ కాలనీ జల్పల్లి (వి) బాలాపూర్ (ఎం) RR జిల్లాకు పోక్సో చట్టం ప్రకారం ఒక ఏడాది కఠిన కారాగార శిక్ష విధించడం జరిగింది.పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో యూ/ఎస్ 354 (డి) ఐపీసీ & సెక్షన్ 12 ఆఫ్ పోక్సో & పహాడి షరీఫ్ స్టేషన్ SC NO 631/2019 ప్రకారం రంగారెడ్డి జిల్లా, ఎల్.బి.నగర్‌లోని గౌరవ ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయమూర్తి గారు నిందితుడిని ఈ రోజు అనగా 27/08/2024న దోషిగా నిర్ధారించారు.

ఈ కేసులో నిందితుడికి లిఒక ఏడాది కఠిన కారాగార శిక్ష మరియు 10,000 జరిమానా విధించడం జరిగింది మరియు బాధితురాలికి పరిహారం రూ. 1,00,000/- అందించబడింది.

# ప్రశాంతంగా గణేశ్ ఉత్సవాల నిర్వహణ

### మట్టి విగ్రహాలనే వినియోగించాలి
### సన్నాహక సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు




హైదరాబాద్,ఆగస్టు 27 ప్రజావినికిడి: గణెళిష్ ఉత్సవాల నిర్వహణ విషయంలో అందరి సహకారంతో ముందుకెళ్తామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ప్రజలు సంయమనంతో ఉత్సవాలు నిర్వహించు కోవాలన్నారు. గణెళిశ్ ఉత్సవాలకు హైదరాబాద్ అతిపెద్ద వేదికగా ఉంటోందని అన్నారు. అన్నిశాఖల అధికారులతో గణెళిష్ ఉత్సవాల సందర్భంగా ఏర్పాట్లపై హైదరాబాద్‌లో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఉత్సవాల్లో గణెళిశ్ నిమజ్జనం చాలా ముఖ్యమైంది. కుల మతాలకు అతీతంగా గణెళిష్ ఉత్సవాలు జరుపుకొంటున్నాం. ఎక్కడ ఏ చిన్న ఇబ్బంది జరగకుండా అన్ని శాఖల అధికారులను ఆదేశించాం. భక్తులకు, మండపం నిర్వాహకులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నాం. మట్టి విగ్రహాలను పెద్ద ఎత్తున వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మట్టి విగ్రహాలు అందరికీ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. అందరికీ వివిధ మాధ్యమాల ద్వారా అవగాహన కల్పిస్తున్నాం. హుస్సేన్ సాగర్ విషయంలో సుప్రీంకోర్టు చేసిన ఆదేశాల అమలుకు ప్రజలందరి సహకారం అవసరం అని శ్రీధర్‌బాబు అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల గౌరవాన్ని పెంచే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. గతంలో జరిగిన ఉత్సవాలను ప్రజల సహకారంతో ఏ విధంగా పూర్తి చేసుకున్నామో, అదే విధంగా ప్రశాంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. ఆర్టీసీ, మెట్రో సౌకర్యాలు మరింత పెంచుతామని, నిమజ్జనం వీలైనంత త్వరగా పూర్తి చేయాలని చూస్తున్నామని వివరించారు.

## సుబ్బారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు...
### తెలిపిన కొలన్ హన్మంత్ రెడ్డి..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 డివిజన్ రంగారెడ్డి నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, యువజన నాయకులు వేణు గౌడ్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టబద్ధంగానే గెస్ట్‌హజ్ నిర్మాణం
### పట్నం మహేందర్ రెడ్డి వివరణ



హైదరాబాద్,ఆగస్టు 27 ప్రజావినికిడి:
ప్రభుత్వ నిబంధనల ప్రకారమే గెస్ట్ హౌస్ నిర్మించుకున్నానని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి తెలిపారు. హిమాయత్ సాగర్‌లో నిర్మించిన గెస్ట్ హౌస్‌పై ఆయన వివరణ ఇచ్చారు. చెరువులు ఆక్రమించి కట్టిన నిర్మాణాల కూల్చివేతను సమర్థిస్తున్నట్లు చెప్పారు.ఎలాంటి చెరువు భూమిని ఆక్రమించి ఇల్లు నిర్మించలేదు. నిబంధనల ప్రకారం లేదని తేలితే నేనే కూల్చివేస్తాను. 111 జీవో పరిధిలో చాలా మంది మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఇళ్లు నిర్మించుకున్నారు. ప్రభుత్వం అనుమతిస్తేనే నిర్మించుకున్నాం. నా గెస్ట్ హౌస్ ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఉంటే కూల్చేయమని చెప్తున్నా. పట్టాభూమిలోనే నా గెస్ట్ హౌస్ ఉంది. అక్కడికి దగ్గర్లోనే చాలా ఫంక్షన్ హాళ్లు ఉన్నాయి. పూర్తి వివరాలు తెలియకుండా కేటీఆర్ మాట్లాడారని భావిస్తున్నానని చెప్పారు.

## శ్రీశ్రీఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం మొదటి వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ..





ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని డి పోచంపల్లి లోని శ్రీ శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం మొదటి వార్షికోత్సవం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ ని ఘనంగా సత్కరించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ఆకాంక్షించారు.

## ఫాక్ సాగర్ చెరువుని పరిశీలించిన హైడ్రా కమిషనర్ ఏవీ. రంగనాథ్





ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో నిఫాక్స్ సాగర్ చెరువుకి పరిశీలించిన హైడ్రా కమిషనర్ ఏవి.రంగనాథ్ కుత్బుల్లాపూర్ జిహెచ్ఎంసి పరిధిలో 15 చెరువుల ఫిర్యాదు పై స్పందించి ఆయా ప్రాంతాలను ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు.

## దశలవారీగా సమస్యలు పరిష్కరిస్తా..
### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..



ప్రజావినికిడి,(షాద్ నగర్): దశలవారీగా పట్టణంలో అన్ని వార్డుల్లో సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు.షాద్ నగర్ పట్టణంలోనీ 16 వార్డులో కాలనీ వాసులు ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు.కాలనీ వాసులతో నేరుగా కలిసి విజ్ఞప్తులను స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎమ్మెల్యే ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశారు. విడుతల వారీగా కాలనీలో పేర్కొన్న సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో 16,2, 18 వార్డు ప్రజలతో సమావేశమై వారి యొక్క విజ్ఞప్తులను స్వీకరించారు.డబుల్ బెడ్ రూమ్ కేటాయింపుల్లో పార్టీలకు అతీతంగా, పారదర్శకంగా కేటాయింపులు చేస్తానని తెలిపారు. ప్రతి పేదవాడికి డబుల్ బెడ్ రూమ్ లు అందేటట్టు చూస్తానని పేర్కొన్నారు.2 వ వార్డు,16వ వార్డు,18 వ వార్డుల్లో ఉన్న కరెంటు సమస్యలను కూడా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. జూనియర్ కాలేజీనీ సుందరంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య,సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి,అగ్గనూర్ బస్వ%శీ%,బచ్చలి నరేష్ , చందులాల్,బాలరాజ్ గౌడ్,బాబర్ ఖాన్, ప్రకాష్ గౌడ్,వెంకటేష్ గౌడ్, సూర్యప్రకాష్ ఖదీర్ కాలనీ వాసులు రమేష్, నాగయ్య,చందు,రామ రావు,శంకర్,మేకల వెంకటేష్,నవీన్ రెడ్డి, రవి తేజ,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యవిద్యార్థిని హత్యాచార ఘటన ప్రకంపనలు
## నేడు బిజెపి 12 గంటల బంద్‌కు పిలుపు

కోల్‌కతా ఆగస్టు 27 ప్రజావినికిడి:
ఇటీవల కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ వైద్య కళాశాలలో వైద్య విద్యార్థినిపై జరిగిన హత్యాచార ఘటన దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటన పశ్చిమ బెంగాల్ రాజకీయాలను కుదిపేస్తోంది. ఈ దారుణం పట్ల బెంగాల్ ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో సెక్రటేరియట్ వరకు చేపట్టిన 'నబన్నా అభియాన్' మార్చ్‌లో పాల్గొన్న వారిపై పోలీసుల వ్యవహారశైలిపై భాజపా మండిపడింది. మమతా బెనర్జీ రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన నిరసనకారులపై లాఠీఛార్జి, టియర్‌గ్యాస్, జలఫిరంగులను ప్రయోగించడానికి నిరసనగా బుధవారం బెంగాల్‌లో 12గంటల బంద్‌కు పిలుపునిచ్చింది. బెంగాల్‌ను కుదిపేస్తున్న 'ఛాత్ర సమాజ్'.. వైద్యురాలి హత్యాచార ఘటన వేళ తెరపైకి హత్యాచారానికి గురైన డాక్టర్ సోదరికి న్యాయం జరగాలన్న ప్రజల డిమాండ్‌ను ఈ నిరంకుశ ప్రభుత్వం చెవికి వినబడేలా చేసేందుకు 12గంటల బంద్‌కు పిలుపునిచ్చినట్లు భాజపా రాష్ట్ర అధ్యక్షుడు సుకాంత మజుందార్ తెలిపారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయడానికి బదులుగా.. మహిళలకు సురక్షితమైన వాతావరణం కోరుకొనే, శాంతిని ప్రేమించే ప్రజలపై మమతా బెనర్జీ పోలీసులతో దాడి చేయించడమేంటని ప్రశ్నించారు.

# కవితకు బెయిల్..
# బీఆర్ఎస్‌లో జోష్..

### శంషాబాద్ లో బిఆర్ఎస్ నాయకుల సంబరాలు...
### న్యాయం గెలిచింది.. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దిద్యాల శ్రీనివాస్..





ప్రజావినికిడి, (శంషాబాద్):ఆగస్టు 27,
కవితకు బెయిల్ రావడం పట్ల కవితకు బెయిల్ బీఆర్ఎస్ లో జోష్ శంషాబాద్ లో బిఆర్ఎస్ నాయకుల సంబరాలు సీనియర్ నాయకులు దిద్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకుల సంబరాలు నిర్వహించారు. శంషాబాద్ బస్టాండు దగ్గర రహదారిపై పటాకులు కాల్చి స్వీట్లు పంచుతూ సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దిద్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు కవితకు బెయిల్ ఇవ్వడం పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. న్యాయం గెలిచిందని కవిత ఎలాంటి తప్పు చేయలేదని సుప్రీంకోర్టు భావించి బెయిల్ మంజూరు చేసిందని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి మంచి రోజులు వచ్చాయని ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి కెసిఆర్ కు కవితకు అండగా ఉన్నారని రాబోయే రోజుల్లో పార్టీకి పూర్వ వైభవం వస్తుందని బిఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి సంక్షేమం సాధ్యమవుతుందని శ్రీనివాస్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యల కోసం కాంగ్రెస్ పార్టీపై పోరాటం చేస్తామన్నారు.ప్రజా సంక్షేమం ప్రజాభివృద్ధి లక్ష్యంగా బిఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ బి.సతీష్ కుమార్,పార్టీ ప్రధాన కార్యదర్శి మంచర్ల మోహన్ రావు, రాజేందర్,హరికృష్ణ అశోక్,జంగయ్య ముదిరాజ్,బాబు, మల్లేష్,గుంటి చరణ్, నరేష్,శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# ఆందోళనలో విద్యుత్ బీసీ,ఓసీ ఉద్యోగులు...

ప్రజావినికిడి, (కూకట్ పల్లి):ఆగస్ట్ 27, తెలంగాణ రాష్ట్రంలోని ట్రాన్స్కో, జెన్కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సంస్థల్లో గత రెండేండ్లుగా వందలాది మంది ఉద్యోగులు పదోన్నతుల కోసం పడిగాపులు కాస్తున్నారు. విద్యుత్తు యాజమాన్యాలు నిర్దిష్టమైన నిర్ణయాలు తీసుకోలేక పోతుండటంతో రెండు అంశాలపై వారు ప్రభుత్వాన్ని వివరణ కోరుతున్నారు. విద్యుత్ సంస్థల్లో 2014, జూన్ 2 నుండి ఉద్యోగులకు కల్పించినటువంటి ప్రమోషన్లలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు సంబంధించి ఆయా పైక్యాడర్లలో వారి ప్రాతినిధ్యాన్ని లెక్కించకుండా ఫీడర్ కేడర్లో యాక్సిలారేటెడ్ ప్రమోషన్ తో పర్యవసరంగా సంక్రమించినటువంటి సీనియారిటీని లెక్కించి కల్పించినటువంటి పదోన్నతులను అన్నింటిని సమీక్షించి నష్టపోయిన బీసీ, ఓసి ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాల్సినటువంటి అంశం ఒకటైతే,నేరుగా పోటీ పరీక్షల ద్వారా ఎంపిక అవుతున్న ఉద్యోగుల సీనియారిటీని మెరిట్ ప్రాతిపదికన నిర్ధారించి తదుపరి కేడర్ కి పదోన్నతి కల్పించాల్సినటువంటిది రెండవ అంశం.


ఉమ్మడి ఏపీ ప్రభుత్వం 2003 నుంచి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లను ప్రవేశపెట్టింది. 2009లో జీవో నెం 26 జారీ చేస్తూ రిజర్వేషన్లు వినియోగించుకొని ఒక కేడర్ నుండి మరొక కేడర్ కు యాక్సిలారేటెడ్ ప్రమోషన్ పొందిన పిదప ఆపై క్యాడర్లలో కూడా ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులకు తగు ప్రాతినిధ్యం లేనట్లయితే అట్టి ఫీడర్ కేడర్లో వారికి పర్యవాసనంగా సంక్రమించినటువంటి సీనియార్టీతో సహా పదోన్నతుల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని తెలిపింది. ఈక్రమంలో జీవోలు 21,5, 2,26లను తప్పుగా అన్వయించుకుని పదోన్నతి పొందినటువంటి క్యాడర్లలో ఆయా వర్గాల వారికి తగు ప్రాతినిధ్యం ఉన్నప్పటికినీ పర్యవాసనంగా సంక్రమించినటువంటి సీనియారిటీని పరిగణలోకి తీసుకొని నిబంధనలకు విరుద్ధంగా పదోన్నతులు కల్పించడం జరిగింది. ఫలితంగా అనేక ఉన్నతస్థాయి పోస్టుల్లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు ఉండాల్సిన శాతానికి మించి లబ్ధి పొందారు. అన్యాయాన్ని గ్రహించిన కొందరు ఉద్యోగులు 2011లో జీవో 26ను సవాల్ చేస్తూ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్లో పిటిషన్ వేశారు. పిటిషన్ను విచారించిన అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ కోర్టు ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు పదోన్నతుల్లో పర్యవసానంగా వచ్చే సీనియారిటీని ప్రాతినిధ్యానికి మించి ఇవ్వకూడదని జీవో 26ను రద్దు చేస్తూ ఉత్తర్వులను జారీ చేసింది.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ, హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు డివిజన్ బెంజ్ 2018లో స్టేట్ ఆఫ్ తెలంగాణ వర్సెస్ ఎస్.ప్రకాష్ ( తెలంగాణ రాష్ట్రం %ఎం% ఎస్.ప్రకాష్ ) మధ్య జరిగిన కేసు తీర్పులో అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ జారీచేసిన ఉత్తర్వులను రద్దు చేస్తూ,జీవో నెంబర్ 26ను సమర్థిస్తూ, పదోన్నతుల్లో రిజర్వేషన్ అమలు చేయుట కొరకు సుప్రీంకోర్టు ఐదుగురు జడ్జిల రాజ్యాంగ ధర్మాసనం 2006లో నాగరాజు కేసు, 2018లో జర్నయల్ సింగ్ కేసు తీర్పుల్లో తెలిపిన విధివిధానాలను ప్రతి క్యాడర్లో ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల ప్రాతినిధ్యాన్ని లెక్కగట్టి ప్రభుత్వ శాఖల్లో, ప్రభుత్వరంగ సంస్థల్లో 2011 నుంచి కల్పించిన పదోన్నతులను అన్నింటిని సమీక్షించి నష్టపోయిన బీసీ,ఓసి ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలను ఆదేశించింది. హైకోర్టు ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం 2019లో అన్ని ప్రభుత్వ శాఖలకు, ప్రభుత్వరంగ సంస్థలకు ఆదేశాలు జారీ చేస్తూ 2014 జూన్ 2 తర్వాత కల్పించిన ప్రమోషన్లలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు సంబంధించి వారి ప్రాతినిధ్యాన్ని లెక్కించకుండా పర్యవసానంగా వచ్చే సీనియారిటీపై పదోన్నతులు కల్పించినట్టయితే ఆ పదోన్నతులను సమీక్షించి నష్టపోయిన బీసీ,ఓసీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని ఉత్తర్వులు జారీచేసింది. అందులో భాగంగా తెలంగాణ సాధారణ పరిపాలన శాఖ,ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, పోలీసు,తదితర శాఖల్లో పదోన్నతులను సమీక్షించారు. కానీ, విద్యుత్తు సంస్థల్లో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఉద్యోగుల విభజనకు సంబంధించిన కోర్టు ధిక్కరణ కేసు సుప్రీంకోర్టులో విచారణలో ఉన్న కారణాలన్ని చూపి నేటికీ అమలు చేయలేదు. మరోవైపు 2021లో విద్యుత్తు సంస్థల యాజమాన్యాలు సుప్రీంకోర్టులో కోర్టు ధిక్కరణ కేసు పూర్తయిన వెంటనే పదోన్నతులు సమీక్షిస్తామని తెలంగాణ ప్రభుత్వానికి లేఖ ద్వారా తెలియజేశాయి. డిసెంబర్ 2022లో విద్యుత్తు ఉద్యోగుల విభజనకు సంబంధించిన కోర్టు ధిక్కరణ కేసు సుప్రీంకోర్టులో విచారణ అనంతరం మూసివేశారు. విద్యుత్తు సంస్థల్లో పదోన్నతులను సమీక్షించాలని 2019లో ఓసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం పిటిషన్ను విచారణకు స్వీకరించిన హైకోర్టు, విద్యుత్తు సంస్థల్లోనూ సుప్రీంకోర్టు విధివిధానాలను అమలుచేసి పదోన్నతులను సమీక్షించాలని ఆదేశించింది. విద్యుత్తు సంస్థల యాజమాన్యాలు పదోన్నతుల సమీక్షపై నిరుడు అడ్వకేట్ జనరల్ అభిప్రాయం కూడా తీసుకున్నారు. ప్రస్తుతం విద్యుత్తు సంస్థల సీఎండీలపై హైకోర్టులో కోర్టు ధిక్కరణ కేసు విచారణలో ఉన్నది. ఏపీ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ శాఖల్లో, ప్రభుత్వరంగ సంస్థల్లో 2011 నుంచి కల్పించిన పదోన్నతులపై సమీక్షకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే పదోన్నతుల్లో వందలాది బీసీ,ఓసీ ఉద్యోగులకు నష్టం జరిగింది. తెలంగాణ ప్రభుత్వ శాఖల్లో పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నియమించబడుతున్న ఉద్యోగుల సీనియారిటీని మెరిట్ ప్రాతిపదికన నిర్ధారించి ఆయా శాఖలకు అభ్యర్థుల సీనియారిటీ జాబితాను తదుపరి కార్యాచరణ కొరకు అందజేయడం జరుగుతుంది. ఆ జాబితా ద్వారా పంపిన ఉద్యోగులకు పదోన్నతులను ఆయా ప్రభుత్వశాఖలు కల్పిస్తున్నాయి. కానీ, విద్యుత్ సంస్థల్లో మాత్రం మెరిట్ ప్రాతిపదికన సీనియార్టీని రూపుదిద్దుకునే కార్యచరణ అమలుకు నోచుకోవడం లేదు. 2011లో అప్పటి యాజమాన్యాలు జోనల్, జిల్లా క్యాడర్లలో నియామకాలు పొందుతున్న అసిస్టెంట్ ఇంజినీర్లకు సంబంధించిన సీనియారిటీని మెరిట్ ప్రాతిపదికన నిర్ధారించాలని టీఓఓ.నం.13ను జారీ చేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ట్రాన్స్కో యాజమాన్యం ప్రత్యేకమైన కమిటీని ఏర్పాటుచేసి కమిటీ నివేదిక ద్వారా 2021లో టీఓఓ నం.954ను జారీచేస్తూ నేరుగా నియామకాలు పొందుతున్న అన్ని క్యాడర్ల ఉద్యోగుల సీనియారిటీని మెరిట్ ప్రాతిపదికన నిర్ధారించాలని నిర్ణయం తీసుకున్నది. ఇతర విద్యుత్తు సంస్థలైన జెన్కో,ఎన్పీడీసీఎల్, ఎస్పీడీసీఎల్ యాజమాన్యాలు కుడా ఉత్తర్వులను జారీచేసి పాక్షికంగా అమలుచేశాయి. తెలంగాణ స్టేట్ సబార్డినేట్ సర్వీస్ నిబంధనల్లోని 33 (బీ), 36 (ఐ) ప్రకారం నేరుగా నియమించబడుతున్న ఉద్యోగుల సీనియారిటీ పోటీ పరీక్షలో పొందిన మెరిట్ ఆధారంగా నిర్ధారించాలని స్పష్టంగా ఉన్నది. ఇదే అంశంపై మెరిట్ ప్రకారమే సీనియారిటీ నిర్ధారించాలని గౌరవ సుప్రీమ్ కోర్టు,గౌరవ హైకోర్టులు మరియు అడ్మినిస్ట్రేటివ్ ట్రిబునళ్లు చెబుతున్నాయి. ఉద్యోగాల నియామక ప్రక్రియలో 100 పాయింట్లు రోస్టర్ అనేది ఎంపిక ప్రక్రియ పూర్తయ్యేవరకు మాత్రమే పాటించాలని, ఒకసారి ఎంపిక ప్రక్రియ పూర్తయిన తర్వాత అభ్యర్థుల సీనియారిటీని పోటీ పరీక్షలో పొందిన మెరిట్ ఆధారంగా నిర్ధారించాలని ప్రభుత్వాలను ఆదేశించనివి. మెరిట్ ఆధారంగా సీనియారిటీలను నిర్ధారించి పదోన్నతులు కల్పించాలని తెలంగాణ ప్రభుత్వం విద్యుత్తు సంస్థలకు ఇప్పటికే మూడుసార్లు వివరణ ఇచ్చింది. ఏపీఎస్ఇబీ సర్వీస్ రెగ్యులేషన్స్ పార్ట్-2లో పొందుపరిచినటువంటి రెగ్యులేషన్ 26 (ఏ) కూడా ఈ అంశాన్ని స్పష్టంగా తెలియజేస్తుంది. సమస్యల పరిష్కారానికై యాజమాన్యాలకు మరియు ప్రభుత్వానికి అనేకసార్లు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. విద్యుత్ సంస్థల్లో పైన తెలిపిన విధంగా సమస్యలు పేరుకు పోయినప్పటికీ వాటిని పరిష్కరించకుండానే ఉప ముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క పదోన్నతులే ముందు ఇవ్వాలని ఆదేశించారని నేడు యాజమాన్యాలు బీసీ, ఓసి ఉద్యోగులకు అన్యాయం జరిగే విధంగా పదోన్నతులు సమీక్షించకుండానే పదోన్నతులు ఇస్తున్నట్లుగా ప్రచారం జరుగుతుంది. ఈ సందర్భంగా యాజమాన్యాల మొండివైఖరిని, ప్రభుత్వ అలసత్వాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం. విద్యుత్ సంస్థల యాజమాన్యాలు, ముఖ్యమంత్రివర్యులు ఏ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ తీసుకొని ఈ క్రింది డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి. లేనట్లయితే విద్యుత్ సంస్థల్లో ఉద్యోగుల మధ్య సయోధ్య దెబ్బతిని కులాల పంచాయతీ తయారై సంస్థల అభివృద్ధికి ఆటంకం కలుగుతుంది. నిరసనలో భాగంగా 4 సెప్టెంబర్ 2024న ఉదయం 10:30 గంటలకు విద్యుత్ సౌద,ఖైరతాబాద్, హైదరాబాదు నందు జరగబోయే మహా ధర్నాలో తెలంగాణ విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న బీసీ,ఓసి ఉద్యోగులందరూ వేల సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి, ఈ కార్యక్రమంలో గౌరవనీయులు ఆర్.కృష్ణయ్య రాజ్యసభ సభ్యులు, ఐక్య కార్యాచరణ సమితి చైర్మన్ కోడెపాక కుమార స్వామి, కన్వీనర్ ముత్యం వెంకన్న గౌడ్,కో చైర్మన్ ఆర్. సుధాకర్ రెడ్డి, కో కన్వీనర్ సి.భాను ప్రకాష్, మారం శ్రీనివాస్,సంపత్ రెడ్డి జీ బ్రహ్మేంద్రరావు, ఎం.విజయ కుమార్, డాక్టర్ చంద్రుడు, ఎం.అశోక్ కుమార్ పి.యాదగిరి,సామల శివాజీ ఎన్. సదానందం,మచ్చా ఐలయ్య, రంగు సత్యనారాయణ, వేణు,హక్ సాబ్, ప్రేమ్ కుమార్,కిషోర్ బొబ్బిలి మురళి,రాజ్ కుమార్ ఏ.మధు తదితర జేఏసీ నాయకులు వందల సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు. డిమాండ్స్: (1) ప్రభుత్వ ఆదేశం తేది:24-10-2019, గౌరవ హైకోర్టు ఆదేశాల ప్రకారం తెలంగాణ విద్యుత్ సంస్థల్లో (టీ జే టీ ఆర్ ఏ ఎన్ ఎస్ సి ఓ,టి జి జి ఈ ఎన్ సి ఓ,టి జి ఎస్ పి డి సి ఎల్, టి జి ఎన్ పి డి సి ఎల్,)జూన్ 2, 2014 నుండి ఇచ్చిన పదోన్నతులను సమీక్షించి నష్టపోయిన బీసీ, ఓసి ఉద్యోగులకు పదోన్నతుల కల్పిస్తూ సాధారణ పదోన్నతులు చేపట్టాలి.(2) తెలంగాణ విద్యుత్ సంస్థల్లో నేరుగా నియమించబడుతున్న ఉద్యోగుల సీనియారిటీని మెరిట్ ఆధారంగా సర్వీస్ రెగ్యులేషన్ 26 (ఏ) పార్ట్-2 ప్రకారం నిర్ధారించాలి.(3) ఎస్పీడీసీఎల్ మరియు ఎస్పీడీసీఎల్ సంస్థల్లో పనిచేస్తున్న జూనియర్ లైన్మెన్ లకు వెంటనే మెరిట్ ప్రకారం సీనియార్టీలను నిర్ధారించి పదోన్నతులు కల్పించాలి. అదేవిదంగా జెన్కోలో మెరిట్ ప్రకారం సీనియారిటీని నిర్ధారించినటువంటి అసిస్టెంట్ మేనేజర్ (హెచ్ఆర్) లకు వెంటనే పదోన్నతులు కల్పించాలి (4)జెన్కోలో 2009 నుండి 2016 వరకు నియమించబడిన అసిస్టెంట్ ఇంజనీర్ల తుది సీనియారిటీని మెరిట్ ఆధారంగా, రెగ్యులేషన్ 26 (ఏ) పార్ట్-2 ప్రకారం ప్రకటించాలి. (5) తెలంగాణ విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న ఆర్టిజన్ ఉద్యోగులకు గతంలో యాజమాన్యాలు ఒప్పుకున్న విధంగా వెంటనే పదోన్నతులు కల్పించాలి (6) తెలంగాణ విద్యుత్ సంస్థల్లో నేరుగా నియమించబడిన జూనియర్ లైన్మెన్లు, జూనియర్ ప్లాంట్ అటెండెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, సెక్యూరిటీ గార్డులు, ఫైర్ మన్,సబ్ ఇంజనీర్లు,జూనియర్ పర్సనల్ ఆఫీసర్లు, జూనియర్ అకౌంట్స్ అధికారులు,కెమిస్టు, అసిస్టెంట్ ఇంజనీర్లు తదితర ఫీడర్ పోస్టులకు సంబంధించిన ఉద్యోగుల సీనియర్టిని మెరిట్ ఆధారంగా నిర్ధారించి సర్వీస్ రెగ్యులేషన్ 26 (ఏ) పార్ట్ -2 ప్రకారం ప్రకటించాలి. (7) తెలంగాణ విద్యుత్ సంస్థల్లో డైరెక్టర్ పోస్టులను వెంటనే భర్తీ చేయ్యాలి (ఆర్.కృష్ణయ్య) రాజ్యసభ సభ్యులు, అధ్యక్షులు,తెలంగాణ విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం
జాతీయ అధ్యక్షులు బిసి సంక్షేమ సంఘం.నాయకులు పాల్గొన్నారు.



## మంకీ పాక్స్ వేగంగా పరివర్తన చెందుతోంది

## కొత్తగా ఐబి స్ట్రెయిన్ హల్ చల్!

హైదరాబాద్,ఆగస్టు 27 ప్రజావినికిడి:
డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో నుండి ఉద్భవించి, ఊహించిన దాని కంటే వేగంగా వ్యాప్తి చెందుతున్న 'క్లాడ్ ఐబి' అని పిలువబడే మంకీపాక్స్ వైరస్ యొక్క కొత్త జాతిని శాస్త్రవేత్తలు నిశితంగా పరిశీలిస్తున్నారు. డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో నుండి ఉద్భవిస్తున్న కొత్త మంకీపాక్స్ జాతిని పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు వైరస్ ఊహించిన దానికంటే వేగంగా అభివృద్ధి చెందుతోందని రిపోర్టు చేశారు. ఈ వేగవంతమైన పరివర్తన వైరస్ అనేక అంశాలను, దాని తీవ్రత , ప్రసార నమూనాలు అస్పష్టంగా ఉంటున్నాయి, దీనిని పరిష్కరించడం మరింత సవాలుగా మారుతోంది. APOBEC3 అని పిలువబడే ఒక మ్యుటేషన్ను కలిగి ఉన్నట్లు జన్యు శ్రేణి ద్వారా గుర్తించబడిన ఈ కొత్త జాతి, మానవులలో వేగంగా ప్రసరించే సామర్థ్యం కలిగి ఉండడంతో ఆందోళనలను పెంచింది. 1970 నుండి ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాల్లో ప్రజారోగ్య సమస్యగా ఉన్న మంకీపాక్స్ , ఫ్లూ వంటి లక్షణాలను , చీముతో నిండిన గాయాలకు కారణమవుతోంది. ముఖ్యంగా ఆఫ్రికన్ ప్రయోగశాలలలో వైరస్ను ట్రాక్ చేయడానికి అందుబాటులో ఉన్న పరిమిత నిధులు , పరికరాల కారణంగా క్లాడ్ ఐబి యొక్క ఆవిర్భావం



కొత్త సవాళ్లను తెచ్చిపెట్టింది.
గతంలో మంకీపాక్స్ అని పిలువబడే ఎంపాక్స్ , 2022లో ప్రపంచవ్యాప్తంగా పెరిగింది, ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచ ఆరోగ్య అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. పది నెలల తర్వాత ఆ ప్రకటన ముగిసినప్పటికీ, కొత్త క్లాడ్ ఐబి స్ట్రెయిన్ మరో ఆరోగ్య అత్యవసర పరిస్థితిని ప్రకటించడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థని ప్రేరేపించింది. ఈ జాతి క్లాడ్ యొక్క పరివర్తన చెందిన వెర్షన్, ఇది కాంగోలో చాలా కాలంగా స్థానికంగా ఉంది, సాధారణంగా సోకిన జంతువులతో సంపర్కం ద్వారా వ్యాపిస్తుంది.

## 12 రాజ్యసభ స్థానాలకు ఏకగ్రీవం

### రాజ్యసభలో మెజార్టీ మార్క్ చేరిన బిజెపి

న్యూఢిల్లీ,ఆగస్టు 27 ప్రజావినికిడి:
రాజ్యసభ ఉప ఎన్నికల్లో 12 స్థానాలూ ఏకగ్రీవమయ్యాయి. 9 రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న 12 రాజ్యసభ స్థానాల్లో ఉప ఎన్నికల నిర్వహణకు ఇటీవల ఈసీ నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 21వరకు నామినేషన్లు స్వీకరించగా.. తొమ్మిది స్థానాల్లో భాజపా, రెండు స్థానాల్లో ఆ పార్టీ మిత్రపక్షాలైన ఎన్సీపీ, ఆర్ఎల్ఎం అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మరోవైపు, తెలంగాణ నుంచి కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ సింఘ్వీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తాజా పరిణామంతో ఎగువ సభలో ఎన్డీయే మెజార్టీ మార్కును అందుకుంది. తాజా ఎన్నికతో రాజ్యసభలో భాజపా బలం 96కి చేరగా.. మిత్రపక్షాలతో కలిపి ఎన్డీయే ఆ బలం 112గా ఉంది. దీనికితోడు అధికార పార్టీకి ఆరుగురు నామినేటెడ్, ఒక స్వతంత్ర సభ్యుడి మద్దతు కూడా ఉంది. తాజాగా కాంగ్రెస్ నుంచి ఒక సభ్యుడు గెలుపొందడంతో రాజ్యసభలో ప్రతిపక్షాల బలం 85కి పెరిగింది. రాజ్యసభలో ప్రస్తుతం మరో ఎనిమిది స్థానాలు ఖాళీగా ఉన్నాయి. జమ్మూకశ్మీర్లో నాలుగు, మరో నాలుగు నామినేటెడ్ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. దీంతో రాజ్యసభలో ప్రస్తుతం సభ్యుల సంఖ్య 237గా ఉండగా.. ఇందుకు మెజార్టీ మార్కు 119గా ఉంది. కొత్త సభ్యులను కలిపి చూస్తే.. ఎన్డీయేకు రాజ్యసభలో మెజార్టీ ఉంది. కగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థుల్లో ..కిరణ్ చౌధరి (భాజపా, హరియాణా), మమతా మొహంతా (భాజపా, ఒడిశా), మిషన్ రంజన్ దాస్ (భాజపా, అస్సాం), రామేశ్వర్ తేలీ (భాజపా, అస్సాం), ధైర్యశీల్ పాటిల్ (భాజపా, మహారాష్ట్ర), రవ్నీత్ సింగ్ బిట్టూ (భాజపా, రాజస్థాన్), ఉపేంద్ర కుశ్వాహా (రాష్ట్రీయ లోక్ మోర్చా, బిహార్), నితిన్ పాటిల్ (ఎన్సీపీ-మహారాష్ట్ర-), మనన్ కుమార్ మిశ్ర (భాజపా, బిహార్), జార్జి కురియన్ (భాజపా, మధ్యప్రదేశ్), రాజీబ్ భట్టాచార్య (భాజపా, త్రిపుర), అభిషేక్ మను సింఘ్వీ (కాంగ్రెస్- తెలంగాణ) ఉన్నారు.






# నా జర్నీ ఇప్పుడే మొదలయ్యింది

## మిస్టర్ బచ్చన్ బ్యూటీ భాగ్యశ్రీ భోర్సే

కొన్ని రోజులుగా నెట్టింట మార్మోగుతున్న పేరు భాగ్య శ్రీ బోర్సే .ఇటీవలే మాస్ రవితేజ–హరీష్ శంకర్‌కాంబినేషన్‌లో వచ్చిన 'మిస్టర్ బచ్చన్' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది. సినిమా విడుదల కాకముందే ఏదో ఒక స్టిల్‌తో నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం ఊహించని డిజాస్టర్ టాక్ తెచ్చుకుంది. సినిమా హిట్టా.. ఫట్టా అనేది పక్కన పెడితే.. తెలుగులో ఇది మొదటి సినిమా కాబట్టి నటిగా తన ఫీలింగ్‌ను అందరితో షేర్ చేసింది. మీ అమ్మాయిపై మీరంతా చూపిస్తున్న ప్రేమ ఊహించలేనిది. నా ప్రయాణం కేవలం ఇప్పుడే మొదలైంది. నా నెక్స్ట్ చాప్టర్‌ను మీతో పంచుకునేందుకు వేచి ఉండలేకపోతున్నా.. అంటూ సోషల్ మీడియాలో రాసుకొచ్చింది భాగ్య శ్రీ బోర్సే.మొత్తానికి భాగ్య శ్రీ బోర్సే సక్సెస్‌ఫుల్‌గా జర్నీ సాగించాలంటే హిట్టు, ఫ్లాపులను ఒకేలా స్వీకరించాలంటూ చెప్పకనే చెబుతోంది. ఈ భామ ప్రస్తుతం విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తున్న వీడీ 12 చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది. దుల్కర్ సల్మాన్ నటిస్తోన్న చిత్రంలో కూడా ఫీ మేల్ లీడ్ రోల్‌లో కనిపించబోతున్నట్టు వార్తలు వస్తుండగా.. వీటిపై క్లారిటీ రావాల్సి ఉంది.

# 'ది ఫేసెస్ ఆఫ్ ఫియర్'..

## దేవర నుంచి ఆసక్తికర పోస్టర్!




యంగ్ టైగర్ ఎన్టీఆర్, కొరటాల శివ కాంబోలో తెరకెక్కుతున్న భారీ బడ్జెట్ మూవీ 'దేవర'. ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా తీసుకువస్తున్నారు. మొదటి భాగం సెప్టెంబరు 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. అంటే సరిగ్గా ఇవాళ్టి (ఆగస్ట్ 27) నుంచి వచ్చే నెల 27 వరకు నెల రోజుల సమయం మాత్రమే ఉంది. దీంతో మేకర్స్ సినిమా నుంచి ఓ కొత్త పోస్టర్‌ను తాజాగా విడుదల చేశారు.అయితే ఈ సినిమాలో ఎన్‌టీఆర్ ద్విపాత్రాభినయం చేస్తున్నారని మొదటి నుంచి ప్రచారం సాగుతోంది. కానీ దీనిపై చిత్రం యూనిట్ నుంచి మాత్రం అధికార ప్రకటన రాలేదు. ఈ క్రమంలో ఇప్పుడు తారక్ డబుల్ షేడ్‌ను పోస్టర్లో రివీల్ చేసింది. 'ది ఫేసెస్ ఆఫ్ ఫియర్' అనే క్యాప్షన్‌తో ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పోస్టర్ను మేకర్స్ విడుదల చేశారు. ఇక ఈ పోస్టర్‌లో తారక్ రెండు డిఫరెంట్ లుక్స్‌లో కనిపించారు. దీంతో దేవర సినిమాలో ఎన్టీఆర్ డ్యుయెల్ రోల్ చేస్తున్నారా? అనే సందేహాలు మరోసారి మొదలయ్యాయి. "మరో నెలలో అతడి రాక ప్రపంచాన్ని కదిలిస్తుంది. సెప్టెంబర్ 27న థియేటర్లలో అతడి మెజెస్టిక్ మ్యాడ్నెస్ ను చూసేందుకు సిద్ధంగా ఉండండి" అంటూ మూవీ టీమ్ రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. కాగా, ఈ సినిమాలో తారక్ సరసన కథానాయికగా బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ నటిస్తోంది. విలన్‌గా మరో బాలీవుడ్ నటుడు సైఫ్‌అలీ ఖాన్ నటిస్తున్నాడు. తమిళ యువ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ బాణీలు అందిస్తున్నాడు. ఇక ఇప్పటికే విడుదలైన మూవీ పోస్టర్లు, గ్లింప్స్ ఇంటెన్స్‌గా, పవర్‌ఫుల్‌గా ఉండడంతో దేవరపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

# బాలీవుడ్ నుంచి శోభితకు ఆఫర్

## వెడ్డింగ్ ఫిక్స్‌తో ..అంగీకరిస్తుందా ..అన్న చర్చ



మరో కొద్ది రోజుల్లో బాలీవుడ్ బ్యూటీ, తెలుగు సోయగం శోభిత దూళిపాళ్ల అక్కినేని వారి ఇంట అడుగుపెట్టబోతున్నది.ఇప్పటికే ఎంగేజ్‌మెంట్ పూర్తి చేసుకున్న నాగ చైతన్య, శోభిత జంట మరో రెండు మూడు నెలల్లో డెస్టినేషన్ వెడ్డింగ్‌తో పెళ్లి పీటలు ఎక్కనున్నారు. ఈ క్రమంలో ప్రస్తుతం తమ సినిమా షూటింగ్‌లను కానిచ్చేస్తున్నారు. నాగ చైతన్య తండేల్ సినిమా షూటింగ్ బిజీలో ఉండగా శోభిత సితార అనే ఓ హిందీ చిత్రంలో నటిస్తోంది. అయితే తాజాగా శోభితకు బాలీవుడ్ ప్రొడక్షన్ హౌజ్ నుంచి ఓ బంఫరాఫర్ వచ్చినట్లు తెలుస్తోంది. షారుఖ్‌ఖాన్, రణ్ వీర్ సింగ్ వంటి అగ్ర హీరోలు నటిస్తున్న డాన్3 సినిమాలో ఓ ప్రత్యేక పాట కోసం మూవీ మేకర్స్ శోభితను సంప్రదించినట్లు బాలీవుడ్ కోడై కూస్తోంది ఈ విషయమై ఇప్పటికే ఆమెతో చర్చలు కూడా ముగిసినట్లు తెలుస్తోంది. అయితే శోభిత ఇప్పటి వరకు తన సినీ కెరీర్‌లో ఒక్క ఐటెం సాంగ్ కూడా చేయలేదు. ఈమధ్యే నాగ చైతన్యతో పెళ్లికి సిద్ధమైన శోభిత మరి ఈ ఐటం సాంగ్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందా, ఇస్తుందా అనే విషయం తెలియాల్సి ఉంది. మరి కోద్ది రోజుల్లో అధికార ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ఇదిలాఉండగా గతంలో నాగ చైతన్య, సమంత పెళ్లి తరువాత అక్కినేని ఫ్యామిలీ ఆమె కెరీర్ విషయంలో ఫుల్ ఫ్రీడమ్ ఇవ్వగా నాగ చైతన్య సమంతను బాగా ప్రోత్సహించాడు. ఆ క్రమంలో సమంత ఒకటి రెండు బోల్డ్ రోల్స్ చేసింది. దీంతో అవే వారి మధ్య విభేదాలకు కారణమనే ప్రచారం కూడా నడిచింది. ముఖ్యంగా ఫ్యామిలీ మ్యాన్ వెబ్ సిరీస్ వారి విడాకులకు ప్రధాన కారణమన్న వార్తలు కూడా అప్పట్లో బాగా హల్‌చల్ చేశాయి. అదే నిజమన్నట్లుగా చైతన్యతో కలిసి విడాకుల ప్రకటన జరిగిన నెలలోపే పుష్ప సినిమాలో సమంత గాటు ఐటెం సాంగ్ కూడా చేసింది.అదంతా ఇప్పుడు గతం అనుకుంటే కొద్దిరోజుల క్రితమే నాగచైతన్య ,శోభిత ల ఎంగేజ్మెంట్ జరగగా రాజస్థాన్‌లో డెస్టినేషన్ వెడ్డింగ్ కు ప్లానింగ్ జరుగుతున్నట్లుగా సమాచారం. మరి ఈ పెళ్లయ్యాక అక్కినేని ఫ్యామిలీ సమంతకు ఇచ్చినట్టుగానే శోభిత సినిమాల్లో నటించడానికి ఒప్పుకుంటారా అనేది వంద డాలర్ల ప్రశ్నలా ఉంది. ఎదయితే సమంత చైతన్య విడాకుల విషయంలో ప్రముఖంగా వినిపించిన బోల్డ్ రోల్స్‌ను శోభితా తన కెరీర్ ముందు నుంచి పోషిస్తూ మంచి పేరు తెచ్చుకుంది. మరి ఇప్పుడు దర్శకుడు ఫరాన్ అక్తర్ డాన్ 3 సినిమాలో ఐటం సాంగ్ ఆఫర్ ఇచ్చారని తెలుస్తోంది. మరీ ఈ ఛాన్స్ ను శోభితా ఉపయోగించుకుంటుందా.. శోభితకు ఫ్యామిలీ నుంచి సపోర్ట్ లభిస్తుందా అనే ఆసక్తికరమైన చర్చ సోషల్ మీడియాలో తెగ నడుస్తోంది.

# నిహారిక కొత్త సినిమా 'బెంచ్ లైఫ్' రిలీజ్ కు సిద్ధం!

నిహారిక కొణిదెల నటి అలాగే నిర్మాతగా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన సినిమా 'కమిటీ కుర్రోళ్లు' విడుదలై మంచి ఆదరణ పొందింది. ఈ విలేజ్ డ్రామా సినిమా ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద దాదాపు 17 కోట్ల రూపాయలను వసూలు చేసింది.ఇప్పటికీ ఈ సినిమా తెలుగు రాష్ట్రాల్లో అనేక స్క్రీన్‌లలో రన్ అవుతోంది. అయితే ఇప్పుడు నిహారిక మరో వెన్ సిరీస్ సిద్ధమవుతుంది. 'బెంచ్ లైఫ్' అనే ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాకు సంబంధించిన అప్డేట్స్ ని సోషల్ మీడియా ద్వారా నిహారిక అభిమానులకు అందిస్తున్నారు.అయితే నిర్మాతగా ఆమె తాజా వెబ్ సిరీస్ బెంచ్ లైఫ్ దాని డిజిటల్ ప్రీమియర్‌ను ప్రముఖ ఓటిటి ప్లాట్‌ఫారమ్ సోనీ LIVలో సెప్టెంబర్ 12న నిర్వహించాల్సి ఉంది. ఈ సిరీస్‌కి సంబంధించిన ట్రైలర్ ఇటీవలే అభిమానుల ముందుకువచ్చింది. బెంచ్ లైఫ్ ట్రైలర్ ఒక సాఫ్ట్‌వేర్ సంస్థలో ఐదుగురు ఉద్యోగుల జీవితాలను చూపిస్తుంది. ఇకపోతే ఇందులో రితికా సింగ్, ఆకాంక్ష సింగ్, రాజేంద్ర ప్రసాద్, నయన్ సారిక, చరణ్ పేరి, వెంకటేష్ కాకుమాను, తనికెళ్ల భరణి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మానస శర్మ దర్శకత్వం వహించిన ఈ వెబ్ సిరీస్ కి పి.కె.దండి స్వరపరిచిన సౌండ్‌ట్రాక్ ఉంది.ఇది ఇలా ఉంటే నిహారిక తన కెరీర్లో ఇప్పటివరకు 'సావ్యసాచి', 'హారర్', 'రేంజర్', 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్లర్', 'డేటింగ్ అనద్యూ' వంటి సినిమాల్లో నటించింది. ఇప్పుడు 'బెంచ్ లైఫ్' సినిమాతో నిర్మాతగా కూడా తన మార్క్ చూపించడానికి సిద్ధమవుతుంది. ఈ సినిమా విడుదల తర్వాత నిహారిక మరో సినిమాలో నటించే అవకాశం ఉంది. ఆ సినిమా వివరాలు త్వరలోనే తెలియనున్నాయి. నిహారిక కొత్త వెబ్ సిరీస్ 'బెంచ్ లైఫ్' రిలీజ్ కు ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సినిమా విడుదల తర్వాత ప్రేక్షకుల నుండి ఎలాంటి స్పందన వస్తుందో చూడాలి.




# విడుదల తేదీని ఖరారు చేసిన 'మత్తు వదలారా 2'




శ్రీ సింహ కోడూరి మరియు సత్య నటించిన "మత్తు వదలారా" సినిమా హిట్ గా నిలిచింది. హిట్ కామెడీ "మత్తు వదలారా" సీక్వెల్‌తో తిరిగి వచ్చింది.

ఒరిజినల్ స్టార్స్ శ్రీ సింహ కోడూరి మరియు సత్య నటించిన "మత్తు వదలారా 2" ట్విస్ట్‌లు, నవ్వులు మరియు హై–ఆక్టేన్ యాక్షన్‌తో నిండిన కొత్త సాహసంతో ప్రేక్షకులను తీసుకువెళుతుంది అని భావిస్తున్నారు. రితేష్ రానా దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ మరియు మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్నారు. సీక్వెల్ యొక్క విచిత్రమైన విశ్వాన్ని పరిచయం చేస్తూ శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌లను ఆవిష్కరించారు. పోస్టర్లు శ్రీ సింహ మరియు సత్య వారి ప్రత్యర్థులపై తుపాకీలను ఝుళిపిస్తూ యాక్షన్–ప్యాక్డ్ భంగిమల్లో ఉన్నాయి."%ఎ.జు%. టీం" (హై ఎమర్జెన్సీ టీమ్) యొక్క ప్రముఖ నేపథ్య ప్రదర్శన సీక్వెల్ యొక్క ఎలివేటెడ్ వాటాలను మరియు థ్రిల్లింగ్ కొత్త మిషన్‌ను సూచిస్తుంది. బాబు (శ్రీసింహ) మరియు యేసు (సత్య) ఇప్పుడు ప్రత్యేక ఏజెంట్లుగా రూపాంతరం చెందడంతో "మత్తు వదలారా 2" మొదటి చిత్రం యొక్క సంఘటనల తర్వాత ప్రారంభమవుతుంది. వారి కొత్త పాత్రలు ప్రత్యేక పనులు ఉల్లాసకరమైన పరిస్థితులు మరియు మరిన్ని మలుపులు మరియు మలుపులు వాగ్దానం చేస్తాయి. ఈ సినిమాలో ఫరియా అబ్దుల్లా, సునీల్, వెన్నెల కిషోర్, అజయ్, రోహిణి, రాజా చెంబోలు, ఝాన్సీ, శ్రీనివాస్ రెడ్డి మరియు గుండు సుదర్శన్ కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం కాల భైరవ, సినిమాటోగ్రఫీ సురేష్ సారంగం మరియు ఎడిటింగ్ కార్తీక శ్రీనివాస్ ఆర్ అందిస్తున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613